ఘనంగా వాల్మీకి జయంతి



మక్తల్‌లో వాల్మీకి చిత్రపటానికి పూజలు చేస్తున్న నాయకులు

మక్తల్: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, బి.శ్రీనివాసులు, రిటైర్డ్ పీఈటీ గోపాలం, బోయ రాములు, ఆంజనేయులు, చిన్నవెంకటేష్, కృష్ణ, కుర్మయ్య, కార్తీక్, శ్రీనివాస్, నాగప్ప, హన్మంతు, కురుమయ్య, ఆనంద్, కార్తిక్‌కుమార్, ఆంజనేయులు, నాగప్ప పాల్గొన్నారు.

మాగనూర్: వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో వాల్మీకి జయంతిని సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వాల్మీకి బోధనలు నేటి సమాజానికి మార్గనిర్దేశనం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌గౌడ్, అశోక్‌గౌడ్, కృష్ణయ్య, శంకర్, వెంకటయ్య, ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని శనివారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకి ఆలయంలో విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదలను అందజేశారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో జయంతిని నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పెద్ద నర్సింహులు, రాములు, చంద్రప్ప, ఆంజనేయులు, నర్సింహులు, మధు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని శనివారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు సిద్దయ్య తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం నర్సింహులు, చిన్నయ్య, లక్ష్మన్న, కల్వాల్ ఆంజనేయులు, నీరజ్, కృష్ణయ్య, భగవంతు, కృష్ణతోపాటు వివిధ పార్టీల నాయకులు జలంధర్‌రెడ్డి, బంగ్లా, లక్ష్మీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, దండు అయ్యప్ప పాల్గొన్నారు.



నర్వలో..

ఊట్కూరు: మండలంలోని పులిమామిడిలో శనివారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలప్ప, చిన్నరాములు, ఆంజనేయులు, కురుమయ్య, చెన్నకేశవులు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



మాగనూర్‌లో..



ఊట్కూర్‌లో..



మరికల్‌లో..

బీఆర్‌ఎస్‌లో చేరిక..



కోస్గి: గుండుమాల్ మండల పరిధిలో శనివారం గ్రామానికి చెందిన కార్యకర్తలు, నాయకులు, ఫ్రెండ్స్ శివాజీ యువజన సంఘాలకు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఫకీరప్ప, వెంకటప్ప, గోవిందమ్మ, రాములు, శ్రీను, శాంతప్ప, రవి, జంగయ్య, చిన్నప్ప, పద్మమ్మతోపాటు సుమారు 150 మంది ఉన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, వెంకట్‌రెడ్డి, జాజం వెంకటేష్, నర్సింహులు, రవీందర్‌రెడ్డి, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్‌పై దాడి

దామరగిద్ద: మండలంలోని మొగులమడ్కకు చెందిన కండక్టర్ జగదీశ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మొగులమడ్కకు చెందిన జగదీశ్ వృత్తిరీత్యా కండక్టర్. శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బైక్‌పై దౌల్తాబాద్ మండలం చిన్న పసులబాద్ మీదుగా మద్దూర్ వెళ్తుండగా పసులవాద్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయగా తలకు బలమైన గాయమైంది. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు వెంటనే మద్దూర్ ప్రభుత్వ ఆస్పత్రికి, అటు నుంచి మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

క్లుప్తంగా

ముమ్మరంగా వాహనాల తనిఖీ



ఊట్కూరు: మండలంలోని సమస్తాపూర్ చెక్ పోస్ట్ వద్ద శనివారం ఎక్సైజ్ సీఐ కవిత ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. తెలంగాణ, కర్ణాటక శివారులో ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్‌వద్ద తనిఖీలు చేపడుతున్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం, డబ్బులు తరలించొద్దని తెలిపారు. రూ. 50వేల పైన డబ్బులు తీసుకెళ్తే సంబంధిత పత్రాలు వెంట తీసుకెళ్లాలన్నారు. పోలీస్ శాఖ, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వాహిద్‌అలీ, సిబ్బంది సురేష్‌కుమార్, ఆంజనేయులు, సంతోష్, రాంరెడ్డి, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ముగిసిన ఉర్సు



మద్దూరు: మండలంలోని దమ్‌గాన్‌పూర్‌లో ఉర్సు ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. శుక్రవారం తెల్లవారు జామున గంధోత్సవం నిర్వహించారు. దమ్‌గాన్‌పూర్, నాగిరెడ్డిపల్లి, ఖాజీపూర్ తదితర గ్రామాల ప్రజలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మద్దూరు, దమ్‌గాన్‌పూర్, పర్సపూర్, నాగిరెడ్డిపల్లి, తదితర గ్రామల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కలు తీర్చుకున్నారు.

టికెట్ ఖరారుతో సంబరాలు




మరికల్: పేట నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డిని గెలిపించుకునేందుకు కష్టపడతామని మండల అధ్యక్షుడు వీరన్న అన్నారు. కాంగ్రెస్ టికెట్ ఆమెకు ఖరారు కావడంతో మండలంలోని శనివారం పార్టీ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజేందర్‌రెడ్డి ప్రజలకు చేసింది ఏమిలేదని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వీరన్న, కృష్ణయ్య, రామకృష్ణ, హరీష్, మల్లయ్య, రఘు, అంజిరెడ్డి, మొగులప్ప, రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



మాగనూర్: మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ సతీష్‌కుమార్ పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శనివారం పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ..పాఠశాలలోని విద్యుత్, ఫర్నీచర్, నీటివసతి, మూత్రశాలలు, వృద్ధులు, దివ్యాంగులకోసం ర్యాంపులను పరిశీలించారు. ఇంతకుముందు ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, రెవెన్యూసిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శక్తి మండల అధ్యక్షుడి ఎన్నిక



మద్దూరు: గిరిజన శక్తి మండల అధ్యక్షుడిగా లక్కయపల్లి తాండాకు చెందిన ప్రేమ్‌చంద్‌నాయక్‌ను రాష్ట్ర గిరిజన శక్తి అధ్యక్షుడు శరత్‌నాయక్ నియమించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంఘం ద్వారా మండలంలోని గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భుక్యా నరేష్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు సురేందర్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

ఊట్కూర్: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి నారాయణరెడ్డి స్వగృహంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల సంక్షేమంకోసం సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మీ, షాధిముబారక్, రైతులకు పెట్టుబడి సాయం, రైతు బీమా, రుణమాఫీ తదితర పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పథకాలు దేశంలో కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రాలలో అమలు కావడం లేదని ఆరోపించారు. సంక్షేమ పథకాలను ప్రతి ఓటరు తెలియజేయాల్సిన బాధ్యత కార్యకర్తపై ఉందన్నారు. అనంతరం స్థానిక భవాని మందిర్‌లో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, జెడ్పీటీసీ అశోక్‌గౌడ్, నాయకులు బాల్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, అరవింద్‌కుమార్, లక్ష్మారెడ్డి, శివరాములు, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జమీర్‌అలీ, కోరం మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

బీఆర్‌ఎస్ విజయం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన మరోసారి బీఆర్‌ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన 50బూత్ కమిటీల సమావేశంలో ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. బీఆర్‌ఎస్ చేపడుతున్న ప్రజాసంక్షేమ ఫలాలు ఇంటింటికీ అందుతున్నాయన్నారు. నూతన మెనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతిపక్షాలు ఎన్ని అవాక్కులు, చవాక్కులు చేసిన వాటిపై సమాలోచనలు చేస్తూ ప్రజలకు వాస్తవాలను వివరిస్తూ బీఆర్‌ఎస్ గెలుపునకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి దేవరమల్లప్ప, ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి ఉన్నారు.

వెలుగు పెండింగ్ వర్క్‌షీట్స్ పరిశీలన

మాగనూర్: మండలంలోని అచ్చంపేట, పెగడబండ, అడవిసత్యారం, కొల్పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కాంప్లెక్స్ హెచ్‌ఎం నర్సింహులు, డీఆర్పీలు నరేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు.. ఎస్‌ఏ పరీక్షల అమలు, ఎఫ్‌అండ్ ఎస్‌ఏ పరీక్షల ఆన్‌లైన్ ఎంట్రీ, వెలుగు అంత్య పరీక్ష, ఎస్‌ఏ–1 పరీక్షా పత్రాల మూల్యాంకనను పరిశీలించారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న హెచ్‌ఎం

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం



కోస్గిలో ఇంటింటి ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష

నారాయణపేట: మరోసారి ఎస్ఆర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పట్టంలోని 15వ వార్డులో ఇంటింటా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో మార్కెట్ చైర్‌పర్సన్ మొసటి జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ అంజలి, నాయకులు సరాఫ్‌నాగరాజు, వేపూరిరాములు, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: బీఆర్‌ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మరోమారు ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష ఓటర్లను కోరారు. ఈ మేరకు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్‌పరిధిలోని పలు కాలనీలో పర్యటించారు. ఆమె మాట్లాడుతూ.. గతంలో దశాబ్దాలుగా జరగని అభివృద్ధి పనులు ఎన్నో చేశామని, మీరు ఎమ్మెల్యేగా మరోమారు బీఆర్‌ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మ్యాకల రాజేష్, నాయకులు నటరాజ్, పప్పి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

మరికల్: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అప్పంపల్లిలో బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇంటింటికీ చేర్చిన ఘనత తమ ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. మరోసారి రాజేందర్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డి, అంజిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

వాకిటి శ్రీహరికి ఘన సన్మానం



మక్తల్: నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరిని శనివారం హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో పలువురు నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అధిష్టానం మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేయడంతో అభినందనలు తెలిపారు. మక్తల్ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు హైదరాబాద్‌కు తరలివెళ్లి ఆయనకు సన్మానం చేశారు. ఇదిలా ఉండగా గతేడాది రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో పాదయాత్ర సరిగ్గా ఇదే రోజు నియోజకవర్గంలో అడుగు పెట్టడం, వాకిటి శ్రీహరికి టికెట్ కేటాయించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రవీందర్‌రెడ్డి సేవలు మరువలేం

కోయిల్‌కొండ: రవీందర్‌రెడ్డి సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ నాయకులు బండియాదవ్ కుమార్, యాదయ్య యాదవ్ అన్నారు. శనివారం గ్రంథాలయ మాజీ చైర్మన్ రెడ్డిగారి రవీందర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రవీందర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా రాజు

ఆత్మకూర్: సీపీఎం మండల కార్యదర్శిగా ఎస్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక ఎంజీ గార్డెన్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, రాష్ట్ర నాయకుడు మహమూద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జీఎస్ గోపి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగినట్లు తెలిపారు. సీపీఎం బలోపేతానికి కృషి చేస్తానని మండల కార్యదర్శి రాజు అన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

చిన్నచింతకుంట: కార్యకర్తలు బీఆర్‌ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చిన్నచింతకుంటలో బీఆర్‌ఎస్ ముఖ్యనాయకుల సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేసి పార్టీ గెలుపునకు కృషిచేయాలన్నారు. కార్యకర్తలు 30 రోజులు కష్టపడి పని చేసి గెలిపిస్తే 18 వందల రోజులు వారి కోసం పనిచేస్తామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వాటిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

పూర్తయిన బీటీ పనులు

చిన్నచింతకుంట: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ కాంతరావు అన్నారు. గూడూర్ నుంచి కురుమూర్తి స్వామి ఆలయం వరకు నిర్మిస్తున్న బీటీరోడ్డు పనులను శనివారం పూర్తి చేసిన సందర్భంగా పరిశీలించి మాట్లాడారు. ఆలయ కమిటీ మెంబర్ నాగరాజు, కురుమూర్తి, చింతలముని పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఊట్కూర్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఊట్కూర్: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. మండలంలోని ప్రధాన వీధుల్లో శనివారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వివేకానంద చౌరస్తా, మెన్‌బజార్, పంచ్ మజీద్, కుర్వగేరి, అంబేద్కర్ చౌరస్తా, ఎల్బీనగర్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు, గ్రామాల్లో ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు, పోలీసులు కీలక పాత్ర వహిస్తారని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పోలీసులు అప్రమత్తంగా ఉంటారని, ఓటర్లు బయడొద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గోకారి, కేంద్ర పోలీసు బలగాలు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రజలకు పోలీసులు అంటే భయం విడాలని, ఫ్రెండ్లీ పోలీస్ వచ్చిందని అదనపు ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పోలీసుల విధులు, సీసీ కెమెరాల , ఫింగర్ ప్రింట్స్, ఆయుధాలు, ట్రాఫిక్ నింబంధనలు, బ్లూకోట్స్, పెట్రోలింగ్ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని తెలియజేశారు. కార్యక్రమంలో సీఐ రాంలాల్, ఎస్‌ఐ పర్వతాలు, ఎస్‌ఐ–2 ఆచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

కోస్గి: పేద, బడుగు, బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధితోపాటు సంక్షేమపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం గుండుమాల్ మండల పరిధిలోని వీరారం పెద్దతాండకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు విక్రంరెడ్డి, సీనియర్ నాయకులు సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళలు, నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలు అప్పులు చేస్తూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ టీపీసీసీ సభ్యులు వార్ల విజయ్‌కుమార్, అన్న కిష్టప్ప, బద్రి రవి, బాబ్యానాయక్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన తండావాసులు

వర్గీకరణ చేపట్టే వరకు ఉద్యమం

ఆత్మకూర్: అర్హులైన దళితులు అన్ని రంగాల్లో వెనుకబడుతున్నారని, వర్గీకరణ చేపట్టే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ రాష్ట్రకార్యదర్శి అజ్జపాగ లక్ష్మణ్ అన్నారు. శనివారం మండలంలోని వీరరాఘవపురం, రేచింతల గ్రామాల్లో సమావేశమై గ్రామకార్యవర్గాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల అధ్యక్షుడిగా కృష్ణయ్య, మురళీ, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, కిష్టన్న, సత్యన్న, శివరాజు, జానయ్య, రవికుమార్, మొగిలన్న, ప్రధాన కార్యదర్శులుగా బాల్‌రాజు, కొండన్న, కళ్యాణ్‌తోపాటు మరో 20 మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నామన్నారు. మందకృష్ణ మాదిగ తలపెట్టిన రథయాత్రకు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అజ్జపాగ మాసన్న, కట్టెలమిషన్ రాజు, శ్రీను, కర్రె శ్రీను, జానకీరాం, సోంబాబు, దండు శ్రీను, రేవల్లి శ్రీను ఉన్నారు.